ప్రజాశక్తి
శనివారం 18 నవంబర్ 2023

భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -అనంతగిరి: మండల కేంద్రంలోని నూతన పెట్రోల్ బంక్ సమీపంలో రైతు కూలీ ఉత్పత్తి సంఘం భవనం నిర్మించేందుకు ఎంపీపీ శెట్టి, నీలవేణి, స్థానిక సర్పంచ్ సోమ్మెల రూతు శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్, ఎంపీపీ లు మాట్లాడుతూ, ప్రభుత్వం రైతు కూలీ ఉత్పత్తిల సంఘం భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిం దన్నారు. పనులను మరింత వేగవంతం చేసి భవనం పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్. నాగులు వెలుగు సీసీలు ఆనంద్, త్రినాథ్, అప్పలరాజు, అకౌం టెంట్ ప్రీతి సిబ్బంది దిలీప్, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ప్రజా ప్రతినిధులు

జగనన్నకు చెబుదాం

సమస్యల పరిష్కారానికి కృషి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ - స్పందనకు 71 వినతులు

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

ప్రజాశక్తి -పాడేరు: జగనన్నకు చెబుదాం స్పందనలో స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఒ వి.అభిషేక్‌తో కలిసి శుక్రవారం ఐటిడి ఏ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 71 ఫిర్యాదులను స్వీకరించారు. విద్యుత్ సమస్యలు, రోడ్డు నిర్మాణాలు, అంగన్వాడీ భవనాలు, అటవీ హక్కు పత్రాలు పంపిణీ, వ్యక్తిగత సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు అందాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే, ఇంజనీరింగ్ విభాగాలు, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగాల్లో ఫిర్యాదులు అపరిషతంగా ఉన్నాయని చెప్పారు. ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు జవాబుదారీగా ఉండాలన్నారు.

స్పందనలో స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని:

అటవీ హక్కు పత్రాలు మంజూరు చేయాలని పాడేరు మండలం కుజ్జలి గ్రామస్తులు కించేయి నాగమణి, పాంగి రత్నకుమారి, కిల్లో సత్యవతి వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం లింగేటి పంచాయతీ కేంద్రం నుండి కుంకం మామిడి గ్రామానికి రోడ్డు నిర్మించాలని పి.కొండబాబు, కె.మోహనరావు, పి.నరేష్ తదితరులు వినతి పత్రం సమర్పించారు. పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ డి.సంపాలు గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మించాలని సర్పంచ్ గుల్లే అశ్విజ దరఖాస్తును అందజేసారు.

జి.మాడుగుల మండలం కోడాపల్లి పంచాయతీ తోటలగొంది గ్రామానికి విద్యుత్తు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కొర్రా నూకరాజు, ఎం. చిన్నారావు వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీ వంతిర్భ గ్రామంలో అంగన్వాడీ భవనం నిర్మించాలని కె.బాబూరావు, పి.కామేశ్వరరావు కోరారు.పాడేరు మండలం ఇరడాపల్లి పంచాయతీ ఎస్. బొడ్డాపుట్టు గ్రామానికి బందవీధి నుండి వచ్చే విద్యుత్తు లైనును ఎగు సోలములు గ్రామం మీదగా మార్చాలని జి.లింగమూర్తి, కె.మహేష్, కె. నాగేశ్వరరావు వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వేంకటేశ్వరరావు, ప్రత్యేక ఉప కలెక్టర్ వి .వి.ఎస్ శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, పంచాయతీ రాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, సి.పి.ఓ. ఎస్ఎస్ఆర్ కె. పట్నాయక్, ఐటిడిఏ పరిపాలనాధికారి ఎం. హేమలత తదితరులు పాల్గొన్నారు

రోగులు, వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిపి కారం లక్ష్మి

వైద్యుల నిర్లక్ష్యంపై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి- విఆర్.పురం

మండలంలోని రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులు విధుల్లో లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, నర్సులతో రోగులకు వైద్య సేవలు అందించడంపై ఎంపిపి కారం లక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిపి నేతృత్వంలో సిపిఎం బృందం శుక్రవారం రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలను సందర్శించింది. ఆస్పత్రిలో ఉండాల్సిన డాక్టర్ లేక, ఆయనకు కేటాయించిన సీటు ఖాళీగా ఉండటంపై ఎంపిపి ఆరా తీశారు. డాక్టర్ ఒక్క రోగిని కూడా చెయ్యి పట్టుకొని పరీక్షించలేదని అక్కడున్న పరిస్థితిని బట్టి అర్థమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ విషయంపై అక్కడున్న వైద్య సిబ్బందిని అడగ్గా, వైద్యులు భోజనానికి వెళ్లారని చెప్పారు. ఏజెన్సీలోని ప్రభుత్వ వైద్యశాలల్లో ఇదే విధంగా ఉంటే రోగులకు వైద్యం అందని ద్రాక్ష అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు నర్సులు చేస్తే డాక్టర్ ఎక్కడికి వెళ్లినట్టు అని ఎంపిపి ప్రశ్నించారు. ఇప్పటికైనా రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు రెగ్యులర్‌గా విధులు నిర్వహించాలని, లేకుంటే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని ఎంపిపి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చినబాబు, నాయకులు పంకు సత్తిబాబు, గుండెపూడి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులకు కొనసాగుతున్న చికిత్స

ప్రజాశక్తి-పాడేరు: పాడేరు మండలంలోని సలుగు పంచాయతీ రాయికోట గ్రామ సమీపంలో గురువారం రాత్రి జరిగిన బోలోరో ప్రమాదంలో 14 మంది గాయాల పాలయ్యారు. బొలెరో వాహనం లోయలోకి దూసుకుపోయి సోలం నూకరాజు అనే గిరిజనుడు అక్కడికక్కడే మృతి చెందిన సంగతి విధితమే. ఈ ప్రమాదంలో గాయపడిన పలువురిని పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి వైద్య సేవల నిమిత్తం తరలించారు. సలుగు పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల నుంచి కూలి పనుల కోసం రాజమండ్రి వలస వెళ్లేందుకు 15 మంది గిరిజనులు బొలెరో వాహనంలో ప్రయాణం అయ్యారు.ఈ ప్రమాదంలో ఎడమ వైపు చాతి పైన తీవ్రంగా గాయపడి కుడి కాలు విరిగిపోయిన ఉలం విశాకులు అనే వ్యక్తిని కేజీహెచ్ కు తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో 13 మంది గెమ్మెలి ఈశ్వరరావు (26), ఉలం సింహాద్రి (19), సాగర మత్య రాజు (28), (32), ఉలం కంఠం రావు(24), తామర్ల రాంబాబు, అల్లంగి కొండమ్మ, తామర్ల బాలమణి, తామర్ల శంకర్, నల్లి నవీన్ కుమార్, నల్లి కొండమ్మ, పాంగి బాలరాజు, డిప్పల ఈశ్వరరావు లకు పాడేరు ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు...

మెడికల్ కౌన్సిల్ సభ్యుడు పరామర్శ

పాడేరు: పాడేరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో . చికిత్స పొందుతున్న బొలోరో వాహన ప్రమాద బాధితుల్ని రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ టి.నర్సింగ్‌రావు పరామర్శించారు. విషయం తెలుసుకున్న ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నర్సింగరావు శుక్రవారం ఉదయం ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని గాయపడిన క్షతగాత్రులను, కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. అధైర్యపడొద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించేలా 24గంటలూ ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని వైద్యులకు, సిబ్బందికి నర్సింగరావు సూచించారు.

సికిల్‌సెల్ ఎనీమియా పిల్లలకు ఉచితంగా మందులు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి జమాల్ బాషా

ప్రజాశక్తి -పాడేరు: పాడేరు జిల్లా ఆసుపత్రి, జిల్లా సత్వర చికిత్సా కేంద్రం (డైక్ సెంటర్) లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతున్న 1-19 సంవత్సరములు కలిగిన పిల్లలకు ఉచితముగా మల్టీ విటమిన్ సిరప్, మాత్రలు, తలస్సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు మాత్రలను ఒక నెలకు సరిపడా అందజేస్తున్నామని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జమాల్ బాషా తెలిపారు. సర్జరీలు అయిన పిల్లలతో పాటు తల్లిదండ్రులకు సలహాలు, ఆరోగ్యకరమైన (చేతులు కడగడం, మంచిగా బ్రష్ చేయటము) అలవాట్లు నేర్పించాలన్నారు.చీలిక పెదవి, అంగిలి కలిగిన పిల్లలకు ఉచితముగా శస్త్రచికిత్సలు చేస్తున్నామన్నారు. శస్త్రచికిత్స అయిన తరువాత పిల్లల తల్లిదండ్రులకు రూ.5000 (వైద్య ఖర్చుల కోసం) వారి వ్యక్తి గత ఖాతాలలో వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, సూపరింటెండెంట్ డాక్టర్ కె. కృష్ణారావు, జిల్లా ఆసుపత్రి, డిఇఐసి వైద్యాధికారి డాక్టర్ కె.బాబ్జీ, డెంటల్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పిల్లలకు అందజేస్తున్న జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జమాల్ బాషా

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి-పాడేరు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రచారం చేయ డానికి కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మూడు వాహనాలు జిల్లాకు చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 15వ తేదీ వరకు జిల్లాలోని 16 మండలాలలో 329 గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఇందులో ముఖ్యంగా పిఎం ఉజ్వల యోజన, ముద్రా రుణాలు, స్టార్ట్ అప్ ఇండియా, ఆయుష్మాన్ భారత్, పిఎం ఆవాస్ యోజన, ఖేలో ఇండియా, పిఎం గరీభ్ కళ్యాణ్ అన్న యోజన, జల జీవన్ మిషన్, తదితర పథకాలపై ప్రచారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వాహనంలో ఒక ఎల్ఇడి స్క్రీన్, సిసి టివి కెమెరా, సౌండ్ సిస్టం, 100 ఎంబిపిఎస్ కెపాసిటీతో వైఫై, స్టేజి, స్టాండులు, హాలోజెన్ ఫ్లడ్ లైట్, జనరేటర్ ఉంటాయన్నారు. జిల్లా వ్యాప్తంగా షెడ్యూల్ ప్రకారం పర్యటిస్తాయని పేర్కొన్నారు.

అవగాహన కల్పిస్తున్న క్రాప్‌జోన్ ప్రతినిధులు

గిరిజనులకు పొగరాని పొయ్యిలు పంపిణీ

ప్రజాశక్తి-కూనవరం

క్రాప్‌జోన్ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మండలంలోని కొండ్రాజుపేట పంచయతీ పరిధి శబరి కొత్తగూడెం గ్రామంలో గిరిజనులకు శుక్రవారం పొగరాని పొయ్యిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలతో ఆ సంస్థ డైరెక్టర్ దన్నేటి పలాసీ రమేష్ సమావేశమై మారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో అత్యధికంగా మట్టితో తయారు చేసిన కట్టెల పొయ్యిలపై వంట చేస్తున్నారని, ఈ పొయ్యిల నుండి వెలువడే పొగ వలన అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తున్నాయని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని క్రాప్‌జోన్ కంపెనీ వారు అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజన్సీలో పొగరాని పొయ్యిలను ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. సుమారు 2 లక్షలకు పైగా పొయ్యిలను అందిస్తున్నట్లు రమేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కొండ్రాజుపేట సర్పంచ్ కట్టం లక్ష్మి, సున్నం అభిరామ్, గొడౌన్ ఇన్‌చార్జి అచ్చారెడ్డి, క్రాప్ జోన్ కూనవరం మండల కో ఆర్డినేటర్ గీత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు సమర్పించాలి

ప్రజాశక్తి-రంపచోడవరం

సివిల్ సర్వీసెస్, గ్రూప్- 1, 2 పరీక్షలకు స్థానిక యూత్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉచిత కోచింగ్‌కు ఈ నెల 5 నుండి16వ తేదీ వరకు పేర్ల నమోదు చేసుకున్న అభ్యర్థులు తమ దరఖాస్తులకు ఎస్ఎస్‌సి, డిగ్రీ మార్క్ జాబితాలు, కుల ధ్రువీకరణ పత్రం, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు జత చేసి శనివారం లోగా సమర్పించాలని వైటిసి మేనేజర్ కె.సుధీష్ తెలిపారు. పూర్తి వివరాల కోసం 7569098197 నెంబర్‌కు ఫోన్ చేసి, లేదా 888563497 నెంబర్‌కు వాట్సప్ ద్వారా సంప్రదించాలని కోరారు.

27 నుంచి కుల గణన

ప్రజాశక్తి-పాడేరు: కుల గణన పారదర్శకంగా చేస్తామని ఈనెల 27వ తేదీ నుండి జిల్లాలో చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం నుండి 22 మండలాల తాహశీల్దారులు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు కులగణన పక్కాగా నిర్వహించాలని సూచించారు. కులగణన సర్వే అధికారులు స్వయంగా ఇంటింటికి తిరిగి పరిశీలించి సర్వే చేయాలని స్పష్టం చేసారు. మండల స్థాయిలో జెడ్‌పిటిసిలను, ఎంపిటిసిలను సమావేశాలకు ఆహ్వానించాలని చెప్పారు. సచివాలయం వ్యవస్థ ద్వారా వాలంటీర్ల ఇంటింటికి వెళ్లి కుల గణన సర్వే చేయాలన్నారు. వాలంటీర్లు సి ఎఫ్ ఎం ఎస్ ఐడి ద్వారా సమాచారం సేకరించాలని చెప్పారు. వాలంటీర్లకు సిఎఫ్ఎం ఎస్ ఐడి ఉండాలన్నారు. ఇళ్లకు వెళ్లి, పక్కా గహం, గ్యాస్ కనెక్షన్ ఉందా లేదా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. కులగణనపై శిక్షణా తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. విక్షిత్ సంకల్పయాత్రకు మండల అధికారులు సహకరించి విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, జిల్లా వెనుకబడిన, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు ఎం.నరసింహులు, జి.జనార్ధన రావు, ఎఎస్‌డబ్ల్యూఓ డి.ఎల్.ఆనందరావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి.ఎస్. కుమార్, గ్రామ వార్డు సచివాలయ సమన్వయకర్త సునీల్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-పాడేరు: జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీలో మిగిలిన 03 నాన్ ఆఫీసియల్ మెంబర్ (ఎస్సీ ఎస్టీ కులస్తులు వారు మాత్రమే), మూడు (ఎన్జీవో)స్వంచంద సంస్థలు నిర్వహిస్తున్న ఇతర కులములు (నాన్ ఎస్సీ ఎస్టీ) వారికి అనధికారి సభ్యులుగా నియమించుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి జి.జగన్నాధరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కమిటి సభ్యులుగా దరఖాస్తు చేసుకొనువారు అల్లూరి సీతారామ రాజు జిల్లా వాసులై ఉండాలన్నారు. సంబంధిత ఆధారాలు (ఫోటోలు/పత్రములతో సహా) తో వారి పూర్తి బయోడేటా జతపరచి, జిల్లా షెడ్యూల్డ్ కుల సంక్షేమ మరియు సాధికారిత అధికారి, అల్లూరి సీతారామ రాజు జిల్లా అధికారికి ఈనెల 25వ తేదీ లోపు అందజేయాలన్నారు. మరిన్ని వివరాకలు : ఫోన్ నెంబర్ కు 8985868068 (సమయం: ఉ: 10 గంటలు నుండి 5 గంటలు వరకు) సంప్రదించాలని కోరారు.

పాము కాటుతో వృద్ధురాలికి అస్వస్థత

ప్రజాశక్తి - చింతపల్లి :- పాము కాటుకు గురై వృద్ధురాలు ఆసుపత్రి పాలైంది. వివరాల్లోకి వెళ్తే జీకేవీధి మండలం కే.కోడిసింగి గ్రామానికి చెందిన బోనంగి బాలమ్మ వ్యవసాయ పనుల నిమిత్తం చేనుకి నడుచుకుంటూ వెళుతుంది. మార్గ మధ్యలో పాము కాటు వేసింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను పెద వలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తరలించి, మెరుగైన వైద్యం నిమిత్తం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

ఆసుపత్రిలో బాధిత వృద్ధురాలు

పేదలందరికీ మెరుగైన వైద్య సేవలు

ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

ప్రజాశక్తి-రంపచోడవరం

ఏజెన్సీలోని పేదలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. పేదల్లో రక్తహీనత నివారణ, వివిధ వ్యాధులకు అందించే వైద్య సేవలపై శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ఎడిఎం అండ్ హెచ్‌ఓ, వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో పిఒ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో రక్తహీనతతో బాధపడుతున్న వారిని గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఏజెన్సీలో ఎంత మంది కుష్టు వ్యాధిగ్రస్తులు ఉన్నది పీహెచ్సీల వారిగా ఆరా తీశారు. ఎంతమంది వ్యాధిగ్రస్తులకు స్క్రీనింగ్ చేశారు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ పథకం అమలు జరుగుతున్న తీరు, ఏయే వ్యాధులకు వైద్య సేవలు అందిస్తున్నదీ అడిగి తెలుసుకున్నారు. నేషనల్ హెల్త్ మిషన్లో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయి, ప్రస్తుతం ఎంతమంది పనిచేస్తున్నదీ వివరాలు సమర్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏడిఎం అండ్ హెచ్‌ఓ జి.ప్రకాశం, వైద్యాధికారులు రాధిక, సాయి రతన్, వినోద్ కుమార్, భావన, సంతోష్, శిరీషారాణి, నిరంజన్, ఎంపిహెచ్‌ఓ పీటర్, హెల్త్ సెల్ ఇన్‌ఛార్జి రఘునాన్సీ, సీనియర్ అసిస్టెంట్ రత్నకుమార్ పాల్గొన్నారు.

సమావేశం మాట్లాడుతున్న ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే

విద్యార్థులకు ఎనీమియా రాకుండా ముందస్తు చర్యలు

ఏజెన్సీలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సికిల్‌సెల్ ఎనీమియా రాకుండా ముందుగానే గుర్తించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే సంబంధిత అధికారులను ఆదేశించారు. సికిల్ సెల్ ఎనీమియా నివారణపై శుక్రవారం స్థానిక ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో పిఒ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలో ఇప్పటి వరకు ఎంతమందికి హెచ్‌బి టెస్టులు నిర్వహించారు, ఇంకా ఎంతమందికి నిర్వహించాల్సి ఉంది, మైల్డ్ మోడరేట్ సివియర్ మోడల్ కేసులు ఎన్ని ఉన్నాయి, సికిల్ సెల్ ఎనీమియా కేసులు ఎన్ని ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమంది పింఛన్లు పొందుతున్నారు, ఇంకా ఎంత మంది పింఛన్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు తదితర వివరాలతో నివేదిక పిహెచ్‌సి వారీగా సమర్పించాలని సూచించారు. విద్య, వైద్యశాఖ అధికారులు ఆశ్రమ పాఠశాలలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశాల్లో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాన్ రాజ్, ఎడిఎంహెచ్‌ఒ జి.ప్రకాశం, ఏటిడబ్ల్యూఓ రామతులసి, ఎంఇఒ ఎంవివి సత్యనారాయణ, వివిధ పిహెచ్‌సిల వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఏం చేశారని మళ్లీ జగన్ కావాలి

- వైసిపి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
- సిపిఎం మండల కార్యదర్శి సీతారామయ్య

ప్రజాశక్తి-కూనవరం

వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్ల పాలనలో ఏమి చేసిందని ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ రావాలని సిపిఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య ప్రశ్నించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అసలు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏ మాత్రం కల్పించారో చెప్పాలన్నారు. నాలుగున్నర ఏళ్ళలో మూడు సార్లు గోదావరి వరదలొచ్చి తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ వల్ల ముంపునకు గురవుతున్న భూములకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రోడ్లు, డ్రైనేజీలు ఎందుకు వేయలేదని, పంచాయతీకి రావాల్సిన నిధులు ఎందుకు ఇవ్వలేదని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు ఎండుతుంటే కరువు మండలంగా ప్రకటించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శబరి నదిపై ఉన్న లిఫ్టుకు ఎందుకు నిధులు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. సాగునీటికి, తాగునీటికి ఎందుకు నిధులు ఇవ్వడం లేదో వంటి విషయాలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడే జగన్ ఎందుకు రావాలో ప్రజలు చెబుతారన్నారు. ఎపికి మళ్లీ జగన్ ఎందుకు కావాలంటే పేరుతో మండలంలో వైసిపి చేసే ప్రచార కార్యక్రమాల్లో అధికారులను చేర్చడం సరికాదన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే అధికారులపై చర్యలు తీసుకోవాలని సీతారామయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమరం పెంటయ్య, సిపిఎం జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు సత్కారం

ప్రజాశక్తి- విఆర్.పురం

జాతీయ పాత్రికేయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీశ్రీ కళా వేదిక అల్లూరి జిల్లా కమిటీ అధ్యక్షులు నూనె రమేష్ అధ్యక్షతన శుక్రవారం మండల కేంద్రం విఆర్.పురం కెవిఆర్ కళాశాలలో పాత్రికేయులకు మెమోంటోలు అందజేసి, సాలువాలతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు విట్టే లలిత మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి రానున్న కాలంలో యువ కళాకారులు, కవులు రావాలని, అందుకు తమ వేదిక ప్రోత్సహిస్తుందని చెప్పారు. అనంతరం తహశీల్దార్ ఎన్ శ్రీధర్, మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు, జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, శ్రీశ్రీ కళావేదిక అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు నూనె రమేష్‌ను పాత్రికేయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు భావి నాగేశ్వరరావు (విశాలాంధ్ర) పి.లక్ష్మణ్‌బాబు (ప్రజాశక్తి) షేక్ ఇబ్రహీం (వార్త) మసకపల్లి సత్తిబాబు (ప్రజాభూమి) వై.నాగేంద్రబాబు (సూర్య), కోట్ల నరేష్ బాబు (పెన్‌షాట్), ముత్యాల సాయికుమార్ (పెన్ పవర్), వల్లి సుందరం (ఆంధ్రప్రభ), తామ్రపల్లి రమేష్ విశ్వనాథ్ (ఆంధ్రప్రభ), మాచర్ల ప్రవీణ్ (పీకే ఛానల్), కె.కృపారావు (మనం), ఎడ్ల విజయరాజు (ప్రజాపవర్), గోలి వికాస్ (న్యూస్), విశ్వం (వాయిస్) మాచర్ల సైదా (ప్రభవార్త), బండి మహేష్ (మనవార్త) గూటాల వేంకటేశ్వర్లు (గోదావరి) పాల్గొన్నారు.

శ్రీశ్రీ కళావేదిక జాతీయ మహిళా అధ్యక్షురాలు వి.లలితను సత్కరిస్తున్న పాత్రికేయులు

మానసిక వ్యాధులపై అవగాహన

వైద్య సిబ్బందికు అవగాహన కల్పిస్తున్న వైద్య నిపుణులు

ప్రజాశక్తి -అనంతగిరి: దీర్ఘకాలికంగా మానసిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం టెలిమానష్ పథకం ప్రవేశపెట్టిందనిఉమ్మడి జిల్లా మానసిక వైద్య నిపుణురాలు ఎన్, తేజస్విని తెలిపారు.ఆశ, ఆరోగ్య సిబ్బందికి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వివిధ రకాల మానసిక ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారికి ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఎవరైనా నిద్రలేమి, దిగులు, కంగారు, ఆందోళన, ఒత్తిడి, మద్యపానానికి బానిసలు, తదితర సమస్యలకు ఉచితంగా మందులు ఇస్తామన్నారు. నెలకి ఒకసారి అనంతగిరి, భీమవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పర్యటిస్తామని తెలిపారు.అవసరమైతే 14416 నంబరుకు ఫోన్ చేస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ. కార్యక్రమంలో అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ బేబీ, జాహ్నవి, ఎంపి హెచ్ఈఓ బి.నర్సింగరావు పిహెచ్ఎన్ బాలమ్మ సిబ్బంది. మానసిక ఆరోగ్య సోషల్ వర్కర్ గేదెల సత్తిబాబు పాల్గొన్నారు.

ఉక్కు దీక్షలకు ఒబిసి నేతల సంఘీభావం

సంఘీభావం తెలుపుతున్న ఒబిసి నేతలు

ప్రజాశక్తి -ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు తమ యూనియన్ తరపున ఎంత దూరమైనా వెళ్లి పోరాడుతామని స్టీల్‌ప్లాంట్ ఒబిసి యూనియన్ నాయకులు బి అప్పారావు స్పష్టం చేశారు.. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెంలో స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షల శిబిరం శుక్రవారం 1009వ రోజుకు చేరిన సందర్భంగా ఓబిసి యూనియన్ నాయకులు పాల్గొని, కార్మికులకు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా ఒబిసి యూనియన్ నేత అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకుంటేనే రిజర్వేషన్లకు మనుగడ ఉంటుందన్నారు. భవిష్యత్తు తరాలకు రిజర్వేషన్ల ఫలాలు అందాలంటే స్టీల్‌ప్లాంట్‌ను కచ్చితంగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, కామేశ్వరరావు, ఎం.ఎన్.ప్రసాద్, గెద్దాడ అప్పలరాజు, గోవిందు, మోహిద్దీన్, ఆర్ఎస్ఎన్ శశిభూషణరావు, పోరాట కమిటీ చైర్మన్ ఆదినారాయణ, మస్తానప్ప, నాయుడు, సన్యాసిరావు, రామకృష్ణ, పల్లా పెంటరావు, ఈశ్వరరావు, గద్దర్ అప్పలరాజు పాల్గొన్నారు

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విఆర్.పురం గ్రంథాలయంలో కవి సమ్మేళనంలో పాల్గొన్న ప్రముఖులు

మారేడుమిల్లిలో ఉత్సాహంగా విద్యార్థుల ఆటల పోటీలు

ప్రజాశక్తి- విఆర్.పురం : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కూనవరం మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ గోవిందరాజులు అధ్యక్షన శుక్రవారం కవి సమ్మేళనం నిర్వహించారు. జెడ్పీహెచ్ స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పండిట్ సిహెచ్ రాజేశ్వరి, ఎస్ అనంత కుమారి, తెలుగు ఎస్జిటి పండిట్ విజయ, ప్రజా నాట్యమండలి కళాకారులు సిహెచ్.సుబ్బారావు, డి.రామ్మోహన్‌రావు అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ముందుగా రాజేశ్వరి శ్లోకంతో ప్రారంభించి, పద్యాలు పాడగా, సిహెచ్ సుబ్బారావు దేశభక్తి గేయాలు ఆలాపన చేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో దేశభక్తి గేయాలు పాడారు. ఈ కార్యక్రమంలో సత్యారపు నాగరాజు, బీడీసీ సూదిపాక శ్రీనివాసరావు, నోముల సాయి మహేష్ పాల్గొన్నారు. అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు.

వ్యాసరచన పోటీలు

డుంబ్రిగుడ: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా శాఖ గ్రంథాలయంలో నాలుగవ రోజు గురువారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో కేజీబీవీ, ఆశ్రమ బాలుర పాఠశాల, ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులు సుమారు 50 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని సునీత మాట్లాడుతూ, గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వివిధ అట్లల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ముగింపు రోజు గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయనున్నట్లు ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కే.సుబ్బారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు

మారేడుమిల్లి : 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంలో మారేడుమిల్లి నీల్ ఆర్మ్ స్ట్రాంగ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురు, శుక్రవారాల్లో విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, కబడ్డీ ఆటల పోటీల్లో సీనియర్స్, జూనియర్ విభాగంలో సుమారు 300 మంది విద్యార్థులు వివిధ పాఠశాలల నుండి పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన బహుమతులు ప్రదానం చేస్తామని మారేడుమిల్లి గ్రంథాలయ అధికారి ఎం రమేష్ తెలిపారు.

డుంబ్రిగుడలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఇంజినీరింగ్ విద్యపై గీతంలో అవగాహన

మాట్లాడుతున్న గీతం ప్రో విసి ప్రొఫెసర్ గౌతమ్‌రావు

ప్రజాశక్తి- విశాఖపట్నం : ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యపై అవగాహనకు శుక్రవారం ఓపెన్ స్కూల్ పేరిట గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో గీతం ప్రో విసి వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాలను పెంచి, ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా గీతంలో కోర్సులను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. నాక్ 'ఎ' గ్రేడు సాధించిన గీతంను ప్రపంచ ర్యాంకింగ్‌లో అగ్రస్థాయికి చేరేలా ప్రణాళికయుతంగా కృషి చేస్తున్నామన్నారు. వర్సిటీలోని ప్రయోగశాలలను ఆధునికరీకరించి, విద్యార్థులకు చదువుతోపాటు నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు. స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించేలా వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్వహిస్తున్నామన్నారు. గీతం విద్యార్థులు ప్రముఖ కంపెనీలోసాధిస్తున్న ఉద్యోగాలే నిదర్శనమన్నారు. గీతంలో ప్రవేశాలకు ఏటా నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్ష ద్వారా ప్రతిభ కనబరిచిన వారికి స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నామన్నారు.

గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్‌లో ప్రతి కోర్సు కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, విద్యార్థులు కోర్సుల ఎంపికలో జాగ్రత్త వహించి, భవిష్యత్తుకు మంచి బాట వేసుకోవాలన్నారు. ప్రతి కోర్సును లోతుగా అవగాహన చేసుకుని ముందుకు సాగాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్ మాట్లాడుతూ, కోర్సు లక్ష్యాలు, ప్రస్తుతం వాటికున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యార్థులు ఇంజనీరింగ్ కోర్సులను ఎంపిక చేసుకోవాలన్నారు. ప్రవేశం పొందే విద్యార్థుల భవిష్యత్తు అత్యుత్తమ స్థాయిలో ఉండటానికిగీతం సహకారం ఉంటుందన్నారు. గీతం అడ్మిషన్ల విభాగం డిప్యూటీ డైరెక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్, లా కోర్సులతోపాటు పారామెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ కోర్సులను గీతం వర్సిటీ నిర్వహిస్తోందని ఆయా కోర్సుల్లో ప్రవేశానికి ఏటా గీతం ప్రవేశ పరీక్షను జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు.

నేడు టిడిపి సమావేశం

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంపై మండల కేంద్రంలోని కమ్యూనిటీ భవనం వద్ద ఈనెల 18న టీడీపీ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి చేపట్టే కార్యక్రమాలపై చర్చించేందుకుగాను ఈ అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు, జనసేన పార్టీ నాయకులు విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

స్టాపర్స్ ఏర్పాటు చేయిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి- పెదబయలు: స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్ఐ పులి మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో అరాడకోట, గలగండ రహదారి మలుపు ప్రాంతాల్లో వాహనాల నియంత్రణకు చర్యలు చేపట్టారు. స్పీడ్ బ్రేకర్స్, స్టాఫ్ బోర్డులు శుక్రవారం ఏర్పాటు చేశారు. ఓవర్ లోడ్ వాహనాల పై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల జిఒ నిబంధనలు మార్చాలి

కాంగ్రెస్ ఒబిసి విభాగం రాష్ట్ర చైర్మన్ మూల వెంకటరావు

ప్రజాశక్తి- మాధవధార : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీకి ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లోని నిబంధనలను సరళతరం చేసి, అర్హులైన ప్రతిఒక్కరికీ ఉచితంగా ఇళ్ల స్థలాలను అందించేలా సవరణలతో కొత్త జిఒ జారీ చేయాలని ఎపి కాంగ్రెస్ ఒబిసి విభాగం రాష్ట్ర చైర్మన్ మూల వెంకటరావు సూచించారు. జిఒ395లోని నిబంధనలు జర్నలిస్టులను తీవ్ర నిరాశకు గురిచేశాయన్నారు. రాష్ట్ర విభజన అనంతరం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తున్నందున, 2014 తర్వాత లబ్ధి పొందని, అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు..ఇళ్ల స్థలాలకు జర్నలిస్టుల తరుపున 40శాతం వాటా చెల్లింపు వారికి భారమౌతుందని, దీన్ని 90:10 నిష్పత్తిగా మార్పుచేయాలని సూచించారు. అలాగే జర్నలిస్ట్‌లకు గానీ, వారి జీవిత భాగస్వాములకు ఇళ్లు, ఇంటిస్థలం ఉంటే, ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే ఇళ్ల స్థలానికి అర్హులు కాదన్న జిఒలోని నిబంధనలను సడలించాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో 1/70 నిబంధన అమలును దృష్టిలో పెట్టుకుని, అక్కడి జర్నలిస్ట్‌లకు మైదాన ప్రాంతంలో ఇళ్లస్థలాలను కేటాయించాలని సూచించారు. జర్నలిస్ట్‌లందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీకి వీలుగా నిబంధనలను సరళతరం చేయాలని వెంకటరావు కోరారు.

నేడు, రేపు టిడిపి, జనసేన నిరసన

ప్రజాశక్తి- గాజువాక: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఈనెల 18,19 తేదీల్లో టిడిపి, జనసేన ఆధ్వర్యాన నిరసన చేపట్టనున్నట్లు గాజువాక నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ, జగన్ నేతృత్వంలోని వైసిపి ప్రభుత్వ నాలుగున్నరేళ్ల పాలనలోకనీసం అభివృద్ధి జరగలేదన్నారు. ప్రధాన రహదారులను పునర్నిర్మాణం మాట అటుంచితే కనీసం మరమ్మతులు చేపట్టకపోవడం ప్రజాసమస్యలపై వైసిపి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని మండిపడ్డారు. టిడిపి, జనసేన జెఎసి ఉమ్మడి పిలుపుమేరకు ఈ నెల18న బిసి రోడ్డు కాకతీయ జంక్షన్ వద్ద, 19న కణితి రోడ్డు జగ్గు జంక్షన్ వద్ద ఇరుపార్టీల ఆధ్వర్యంలో మహా నిరసన చేయనున్నట్లు తెలిపారు. విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు, గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోన తాతారావు పాల్గొంటారని, రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని మహానిరసన జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



కాఫర్ డ్యామ్ వల్ల నిల్వ ఉండిపోయిన నీరు

కాఫర్ డ్యామ్‌తో గోదావరి నీరు కలుషితం

- తాగునీటికి ఇబ్బంది పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి- విఆర్.పురం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా చేపడుతున్న కాఫర్ డ్యామ్ వల్ల గోదావరి, శబరి నదుల నీరు కలుషితమవుతోంది. దీంతో విలీన మండలాల్లోని ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ ప్రాంత ప్రజలు పూర్వ కాలం నుండి గోదావరి, శబరి నదుల నీళ్లను తాగేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. దిగువన కాఫర్ డ్యామ్ నిర్మించడం వల్ల నీళ్ల ప్రవాహం ఆగిపోయింది. నీళ్లు నిల్వ ఉండిపోవడంతో నీళ్ల రంగు మారిపోయింది. దీంతో గోదావరి పరివాహక గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శబరి, గోదావరి రెండు నదులున్నా ఆ నీటిని తాగడానికి వీల్లేకుండా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. నీరు రుచి కూడా లేదని, స్నానం చేస్తే వంటి మీద దురదలు, ఎలర్జీ వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తయ్యే తాగు, వాడుకకు నీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-విఆర్.పురం : మండలంలోని రేఖపల్లిలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం శుక్రవారం జరిగింది. భవిష్యత్‌లో ఉమ్మడిగా నిర్వహించబోయే కార్యక్రమాల గురించి చర్చించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా రేఖపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి మొబైల్ ద్వారా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, జెడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు, ఇరు పార్టీల నాయకులు బురక కన్నారావు, ముత్యాల రాంబాబు, ప్రమీల, బొర్రా నరేష్, సవలం రాజేంద్రప్రసాద్, ముత్యాల సిద్ధు, సుదర్శన్‌రావు, గుండు బోయిన వెంకటస్వామి, అంజన్‌రావు, సున్నం నాగేశ్వరరావు, బీరక సూర్య ప్రకాష్‌రావు, కారం సిరమయ్య, ముత్యాల చంద్రశేఖర్, పాయం సుబ్బారావు, రేవు సింహాచలం, ముత్యాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తిం - ఎంవిపి.కాలనీ : బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఎంప్లాయీస్, టీచర్స్ అండ్ వర్కర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర స్థాయి సమావేశం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఛైర్మన్ కేతా శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం సాయత్రం నగరంలోని ఓ హోటల్‌లో జరిగింది. నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకుని అందరికీ పరిచయం చేశారు. జెఎసి రాష్ట్ర గౌరవ చైర్మన్‌గా మందారపు వెంకటరామయ్య, వైస్ చైర్మన్‌గా ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రాజమాణిక్యం కటికితల, చైర్మన్‌గా ఎపిఎస్ ఆర్‌టిసికి చెందిన పక్కిభూషణరావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా ఇరిగేషన్ జెఇ కె.గౌరమ్మ, సెక్రటరీగా ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ఎడి.పాల్, విశాఖ జిల్లా చైర్మన్‌గా స్టీల్‌ప్లాంట్ టెక్నీషియన్ దొమ్మేటి అప్పారావు, పాడేరు జిల్లా సెక్రటరీగా నక్క సత్యనారాయణ ఎన్నికయ్యారు. వారికి పలువురు అభినందనలు తెలిపారు.

అంతటా కరువే..!

- అయినా కనికరం చూపని ప్రభుత్వం
- సర్కారు విస్మరణపై రైతు విస్మయం
- నేటి జెడ్‌పి సమావేశంపై ఎన్నో ఆశలు
- ఉమ్మడి విశాఖను కరువు ప్రాంతంగా ప్రకటించేలా తీర్మానం చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో కరువు తీవ్రత ఎక్కువగా వుంది. వర్షాభావంతో రైతుకు పెట్టుబడులూ చేతికిరాని పరిస్థితి దాపురించింది. ఖరీఫ్‌లో పంట నమోదు నుంచి దిగుబడుల వరకు పరిస్థితులు ఆశాజనకంగా లేవు. కరువు ప్రకటనకు అర్హత కలిగిన మండలాలనూ ప్రభుత్వం విస్మరించింది. కరువుతో నష్టపోయిన రైతును ఆదుకుంటామన్న భరోసా ఇవ్వలేకపోయింది. ఉమ్మడి జిల్లాలోని ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేలు తమకేమీ రైతు సమస్యలు, కరువు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. శనివారం జరగనున్న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలోనైనా చర్చించి ఉమ్మడి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపించాలని రైతులు కోరుతున్నారు.

అనకాపల్లి జిల్లాలోని 24 మండలాల్లో వ్యవసాయశాఖ నివేదిక ప్రకారం జూన్ ఒకటి నుంచి అక్టోబర్ 25 వరకు 881.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాల్సివుండగా 633.1 మిల్లీమీటర్లు నమోదైంది. - 28 శాతం వర్షపాతం లోటు ఉంది. 16 మండలాల్లో తక్కువ వర్షం కురిసింది. ఈ ప్రభావం ఖరీఫ్ పంటలపై పడింది. 2,04,982 ఎకరాల్లో పంటలు వేయాల్సివుండగా, వర్షాభావ పరిస్థితులతో 1,35,167 ఎకరాల్లో రైతులు పంట వేశారు. సాగులో 66 శాతం నమోదైంది. ఇందులో వరి 1,36,460 ఎకరాలకు లక్షా ఆరువేల ఎకరాల్లో సాగైంది. దీంట్లో 50 వేల ఎకరాలకుపైగా పంట రైతు చేతికిరాని పరిస్థితివుంది. ఏజెన్సీలో - 20 శాతం వర్షపాతం లోటువుంది. వరి లక్షా రెండు వేల ఎకరాల్లో సాగుకావాల్సివుండగా 91 వేల ఎకరాల్లో పంట నమోదైంది. విశాఖ జిల్లాలో - 21.4 శాతం వర్షపాతం లోటు వుంది. 13,937 ఎకరాలకు 11,701 ఎకరాల్లో పంట నమోదైంది. దీంట్లో సగానికిపైగా పంట ఎండిపోయిన పరిస్థితులున్నాయి. కరువు ఇంత తీవ్రంగా వున్నా ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితుల్లో జిల్లా పరిషత్ సమావేశంలోనైనా వ్యవసాయంపై చర్చించి దెబ్బతిన్న పంటలను పరిగణనలోకి తీసుకొని కరువుగా

ఇటీవల నక్కపల్లిలో ఎండిన వరి పైరుతో నిరసన తెలుపుతున్న రైతులు

ప్రకటించాలని తీర్మానం చేయాల్సివుంది. సమావేశపు అజెండాలో ప్రాధాన్యతాంశంగా వ్యవసాయాన్ని పెట్టడంతో తగిన ప్రాధాన్యత సమావేశం ఇస్తుందన్న ఆశ రైతుల్లో వుంది.

ఉపాధి పనుల కల్పన కీలకం

ఏజెన్సీలో వ్యవసాయ పనుల్లేక, ఉపాధి పనులు కరువై గిరిజనులు వలస వెళ్తున్నారు. అనంతగిరి మండలం నుంచి పనుల కోసం గుంటూరు ప్రాంతానికి వలస వెళ్లిన గిరిజనులకు అక్కడ కూలి ఇవ్వకుండా పనులు చేయించడంతో కొంతమంది తప్పించుకొని సొంత గ్రామాలకు చేరుకున్నారు. వలసలు లేకుండా ఉపాధి పనులు కల్పించాల్సిన అవసరం వుంది. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరగనున్న సర్వ సభ్య సమావేశానికి ముందు జిల్లా పరిషత్ ఒకటి నుంచి ఏడు స్థాయీ సంఘ సమావేశాలు జరగనున్నాయి. జిల్లా పరిషత్ సమావేశంలో 2023-24 సవరణ బడ్జెట్, 2024-25 అంచనా బడ్జెట్ ఆమోదానికి సభలో ప్రవేశపెట్టనున్నారు.

ప్రజా సమస్యలను లేవనెత్తుతా : సిపిఎం జెడ్‌పిటిసి గంగరాజు

'ఏజెన్సీలో నాన్‌షెడ్యూల్ గ్రామాల్లో గిరిజనుల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. గిరిజనుల భూములకు రక్షణ కల్పించాల్సివుంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాను కరువుగా ప్రకటిస్తూ తీర్మానం చేయాలి. భాషా వాలంటీర్లకు కనీస వేతనం అమలు చేయాలి. విద్యుత్, రహదారుల సౌకర్యంలేని గ్రామాలపై దృష్టి పెట్టాలి. వలసలు నిరోధించేందుకు ఉపాధి పనులు కల్పించాలి. పాడేరు నుంచి విశాఖపట్నం వచ్చే రహదారికి మరమ్మతులు చేపట్టి, ప్రమాదాలు నివారించాలి. ఈ అంశాలు చాలా కీలకం. వీటిని సమావేశంలో లేవనెత్తుతా' అని అనంతగిరి సిపిఎం జెడ్‌పిటిసి సభ్యులు డి.గంగరాజు తెలిపారు.

మూఢ నమ్మకాలను వీడాలి

ప్రజాశక్తి- మోతుగూడెం : చేతబడి, సిల్లంగి, దిష్టి తగలడం వంటి మూఢనమ్మకాలు వీడాలని, ప్రతి ఒక్కరూ చదువుకొని జ్ఞానం పెంచుకోవాలని భారతీయ నాస్తిక సమాజ్ జ్ఞాన మండలి అధ్యక్షులు బైరి నరేష్ అన్నారు. చింతూరు మండలం, మోతుగూడెం, పలు గిరిజన గ్రామాల్లో శుక్రవారం బైరి నరేష్, ఆయన సహచరులు పర్యటించారు. అక్కడ గిరిజనుల జీవన శైలిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ యువతీ, యువకులు భారత రాజ్యాంగాన్ని, మూఢనమ్మకాల నివారణ పుస్తకాలు చదవాలని సూచించారు. ప్రతి విషయాన్ని పరీక్షించి నిజం తెలుసుకోవాలన్నారు. అమాయక ప్రజలను మోసం చేయడానికే ఇలాంటి మూఢనమ్మకాలను కొంతమందిని సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సైన్స్ మాత్రం సమాజాన్ని కాపాడుతుందని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న బైరి నరేష్

భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు

ప్రజాశక్తి - విలేకరుల యంత్రాంగం

నాగుల చవితి వేడుకలు శుక్రవారం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. జీకే వీధి మండలం సీలేరు, దుప్పిలివాడ, దారకొండ, గుమ్మిరేవులు తదితర పంచాయితీ పరిధిలో ప్రజలు పుట్టల్లో పాలు పోశారు. మారమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఉన్న నాగేంద్రని గుడిలో పూజలు నిర్వహించారు. మారేడుమిల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నాగుల చవితి వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని సోమిరెడ్డి పాలెంలో కుట్రవాడ గ్రామానికి చెందిన సార్ల వారి కుటుంబ సభ్యులు, మారేడుమిల్లి గ్రామానికి చెందిన పాములేటి వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వారి కుల దైవమైన బాలనాగమ్మ తల్లి ఆలయంలో ప్రధాన భక్తుడు అయిన షేక్ బాజ్జి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సుమారు 500 మందికి అన్నదానం చేశారు.

సంధ్య మెరైన్స్ వైజాగ్ మారథాన్ టీషర్ట్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వైజాగ్ రన్నర్స్ సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న నిర్వహించనున్న సంధ్య మెరైన్స్ వైజాగ్ మారథాన్ కార్యక్రమానికి సంబంధించిన టీషర్ట్, మెడల్ ఆవిష్కరణ కార్యక్రమం నగరంలోని నోవోటెల్ హోటల్‌లోగల నాటిక హాల్‌లో జరిగింది. నగర పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడలు, పరుగును అందరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. వైజాగ్ మారథాన్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైజాగ్ రన్నర్స్ సొసైటీ ప్రెసిడెంట్ బాలకృష్ణా రాయ్, సంధ్య మెరైన్స్ ఎమ్‌డి ఆనంద్, వైజాగ్ రన్నర్స్ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కట్టా రవి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి - రంపచోడవరం : మండలంలోని తాలేపాలెం గ్రామస్తులు కట్టా రవి అనారోగ్యంతో మరణించగా, ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. రవి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కారం సురేష్ బాబు, నాయకులు కారం సింహాచలం, వై.నిరంజన్ దేవి, కుంజం బాపన్న దొర, సలాది బాపిరాజు, మడకం పండుదొర, పార వెంకన్న బాబు, కారం చిన్నబ్బాయి దొర, గుర్రాల అర్జున్, కారం బాపిరాజు, వల్లాలా వెంకన్న బాబు, పార బాపిరాజు, కట్టా వెంకన్న పాల్గొన్నారు.

ఆదర్శ రైతు నాగిరెడ్డి

ప్రజాశక్తి-విఆర్.పురం

మండలంలోని అడవి వెంకన్నగూడెం గ్రామానికి చెందిన ఆదర్శ రైతు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా బొజ్జి తనయుడు కుంజా నాగిరెడ్డి సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తూ మంచి దిగుబడి సాధిస్తున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఎటువంటి రసాయనక ఎరువులు, పురుగు మందులు వాడకుండా, పశువుల పెంట, సేంద్రియ పద్ధతిలో తయారు చేసే మందులు వాడుతూ వరి సాగు చేస్తున్నారు. చీడపీడలు లేకుండా, వరి పంటను ఆరోగ్యంగా పెంచుతూ అధిక దిగుబడులు సాధిస్తున్నారు. ప్రతి రైతు ఇలా సేంద్రియ పద్ధతులు నేర్చుకొని పంటలు పండించాలని నాగిరెడ్డి సూచిస్తున్నాడు. సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్న రైతు నాగిరెడ్డిని పలువురు రైతులు, మండల వాసులు ప్రశంసిస్తున్నారు.

సాగు పనుల్లో నిమగ్నమైన రైతు నాగిరెడ్డి

'గరుడ యాప్‌తో ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతు'

ప్రజాశక్తి - కలెక్టరేట్ : గరుడ యాప్ ద్వారా ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతవుతున్నాయని ఎన్నికల అధికారులు తెలిపారని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ తెలిపారు. తన కుటుంబంతోపాటు తూర్పు నియోజకవర్గంలో 40 వేల ఓట్లు గల్లంతైన నేపథ్యంలో వివరంగా జిల్లా కలెక్టర్‌కు తాను ఫిర్యాదు చేయగా శుక్రవారం తన నివాసానికి స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్, స్టీల్‌ప్లాంట్, తూర్పు నియోజకవర్గం ఎలక్టోరియల్ ఆఫీసర్ మోహన్‌రావు, బూత్ లెవెల్ ఆఫీసర్ కృష్ణవేణి చేరుకున్నారన్నారు.